తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
09 సెప్టెంబర్ 2025
పేజీలు : 10
Follow :




# కౌలు రైతుకు మిగిలిన కన్నీళ్లు...

### - 7.5 ఎకరాల వరి సాగు నీటి పాలు...

### - పెట్టు బడికి 1లక్ష ఖర్చు....



**చిలప్ చేడ్,08సెప్టెంబర్ జనంసాక్షి :** గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షం కారణంగా మంజీరా నది నీటి ముంపుకు గురైన వరి పంట చిలప్ చేడ్ మండలంలోని అజ్జమర్రి గ్రామనికి చెందిన కౌలు రైతు కూని యాదయ్య అనే రైతు అదే గ్రామానికి చెందిన 7.5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అందులో వరి పంట సాగు చేయగా గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా మంజీర నది నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో వారం రోజులుగా నీటి ముంపుకు గురైన 7.5 ఎకరాల వరి పంట సాగుకు ఖర్చు సుమారుగా 1 లక్ష రూపాయలు పెట్టు బడికి ఖర్చయిందని రైతు ఆవేదన చెందుతున్నాడు 7.5 ఎకరాల వరి పంట నీట మునిగి తీవ్రంగ నష్టం వాటిలిందని తను పెట్టుబడికి తెచ్చిన లక్ష రూపాయలకు మిత్తి కూడా కట్టలేని స్థితిలో పంట నష్టం వాటిలిందని రాష్ట్ర ప్రభుత్వం తనకు పంట నష్టం ద్వారా గుర్తించి తగిన సహాయం చేయాలని రైతు ఆవేదన చెందుతున్నాడు మండల వ్యవసాయ అధికారులు వచ్చి ముంపుకుగురైన పంట లను రాసుకోవడం జరిగింది కావున రాష్ట్ర ప్రభుత్వం మండలంలో పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి వారికీ తక్షణమే ఒక్క ఎకరాకు 30,వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించాలని రైతు అన్నారు. ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయ గ్రామాల రైతులు అన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**టేక్మాల్, సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**



28 కోట్ల 45 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు వైద్య ఆరోగ్య శాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. టేక్మాల్ మండలంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 20 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్లకు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 కోట్ల 45 లక్షలు రూపాయల వ్యయంతో బి.టి రహదారు లకు శంకుస్థాపన చేశారు. పల్లెల ప్రగతికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగి స్తుందని, మోడల్ పాఠశాల, కళాశాలకు మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ధనురా గ్రామంలో 4 లక్షలు అంచనా వ్యయం తో మెదక్ జిల్లాలో కొత్తపల్లి నుండి చింతకుంట వరకు రోడ్డు,టేక్మాల్ నుండి ధనురా 3 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఎన్‌టిఎఫ్‌డిఎఫ్ నిధులతో 5.19 కోట్ల రూపాయల వ్యయంతో ఎల్లంపల్లి తాండ, మొరవని కుంట తండా, యోగ్యతాండ మీదుగా ఆర్ అండ్ బి రోడ్డు ఎల్లుపేట ఎక్స్ రోడ్డు వరకు. అనంతరం మంత్రి మోడల్ స్కూల్ ని సందర్శించారు. మోడల్ స్కూల్ మౌలిక వసతులపై సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఉపాధ్యాయులతో సంప్రదింపులు జరిపి, కంప్యూటర్ ల్యాబ్ వెంటనే ప్రారంభించాలని, మీకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 326 లక్షల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకటా పూర్ తండా వరకు బిటి రోడ్డు, రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నార్సింగి నుండి శంకరంపేట వరకు 1300 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్‌డిఓ రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్అండ్‌బి ఈ.ఈ సర్దార్ సింగ్, పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ట్రైబల్ వెల్ఫేర్ డిఈ భాషా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విభాగం ద్వారా పెట్రోల్ బంకులో నాణ్యత

### పోలీసులపై ప్రజలకు విశ్వసనీయత పెరిగింది - రాష్ట్ర పోలీసు హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ రెడ్డి





**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 8 జనంసాక్షి :** పోలీస్ సంక్షేమ విభాగం నుంచి ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ పంపు ప్రజల నమ్మకం మేరకు నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా అమలు చేయడం జరుగు తుందని పోలీస్ ఐ.జి. రమేష్ ప్రజలకు భరోసా కల్పించారు. సోమవారం వనపర్తి మండలం రాజపేట గ్రామ శివారులో వనపర్తి పోలీస్ శాఖ సౌజన్యంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐజి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్తానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌తో కలిసి పెట్రోల్ బంకును ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీసులపై విశ్వసనీయత పెరిగిందని అన్నారు. వనపర్తి జిల్లాలో పోలీస్ విభాగం ద్వారా పెట్రోల్ బంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇస్తే జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , స్తానిక శాసన సభ్యులు వేగంగా స్పందించి అనతి కాలంలోనే అన్ని అనుమతులు ఇవ్వడంతో షరవేగంగా కేవలం 4 నెలల వ్యవధిలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఈ ప్రాంతంలో భవిష్యత్తులో బైపాస్ రోడ్డు, మదన పురం రైల్వే నుంచి వనపర్తి వరకు కొత్త క్యారిడార్ నాలుగు లైన్ల రోడ్లను నిర్మిస్తే వాణిజ్యపరంగా అభివృద్ధి చెంది మరిన్ని సంస్థలు ఏర్పాటు అవుతాయని తద్వారా నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మత్స్యశాఖ తరపున రూ.47 కోట్లతో వనపర్తి జిల్లాకు ఎక్స్ పోర్ట్ ఓరియెంటెడ్ యూనిట్ మంజూరు అయిందని తెలిసిందని, అది కూడా నెలకొల్పితే ఈ ప్రాంతం వాణిజ్యపరంగా బాగా అభివృద్ధి చెందుతుంద న్నారు. పోలీసుల మీద పెరుగుతున్న నమ్మకానికి అనువుగా పెట్రోల్ పంపు నిర్వహణలో పారదర్శకత, నాణ్యతా ప్రమాణాలు పాటించి ,ప్రజల ఆదరణ మరింత పొందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇండియా జస్టిస్ రిపోర్టులో భారతదేశంలోనే తెలంగాణ పోలీసులు ప్రథమ స్థానంలో ఉండడం చాలా గర్వకారాణమన్నారు.

**పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకం**

**- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘరెడ్డి**

పోలీసులు ప్రజలకు అండగా నిలబడి వారి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. పోలీస్ విభాగం పై ప్రజలకి మంచి నమ్మకం ఉండటంతో పట్టణ శివారులో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. పెట్రోల్ బంకుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తారనే నమ్మకం ప్రజలకు ఉంటుందని తెలిపారు. పెంచుతున్నారన్నారు. అలాగే రాబోవు రోజుల్లో కొత్తకోట, వనపర్తి క్యారీడర్ ఏర్పాటు కోసం చేసిన ప్రతిపాదనలను ఆర్ అండ్ బి మంత్రికి ఇవ్వడం జరిగిందన్నారు. దీంతోపాటుగా వనపర్తికి ఒక బైపాస్ రోడ్డు కూడా



పెబ్బేరు కనెక్టింగ్ చేస్తూ ప్రతిపాదించడం జరిగింది అన్నారు. అది కూడా మంజూరు అయిందని త్వరలోనే పనులు చేస్తామన్నారు.

**నాణ్యత ప్రమాణాలు పెంచితే.. పెట్రోల్ వినియోగం పెరుగుతుంది**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

జిల్లాలో ఏర్పాటుచేసిన పోలీస్ పెట్రోల్ బంక్ లో క్వాలిటీ, క్వాంటిటీ పార దర్శకంగా ఉంటుందని అన్నారు. అందుకు అనుగుణంగా నాణ్యత ప్రమా ణాలు పెంచితే మరింతగా పెట్రోల్ వినియోగం జరుగుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక చొరవ తీసుకొని కొద్ది నెలలోనే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం కీలక పరిణామం అన్నారు. ఎస్పీ రావుల గిరిధర్ తో పాటు వారి సిబ్బందిని అభినందించారు. త్వరలోనే అంతే వేగవంతంగా మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే పెట్రోల్ బంకులను పూర్తిచే యాలని ఐఓసీఎల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ ఓ సి ఎల్ అధికారులు సుమిత్ర, శరణ్య, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, సిఐలు, ఎస్సైలు,తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని లడ్డుకు అపూర్వ రికార్డు ధర

**- కైవసం చేసుకున్న కోంకల్ రవింద్ర**

**కృష్ణ, సెప్టెంబర్ (జనం సాక్షి):** మండలం గుడేబల్లూర్ గ్రామం స్కూల్ ఏరియాలో గణపతి ఎస్ ఎవైఎఫ్ యూత్ స్కూల్ ఏరియాలో ఆధ్వర్యంలో కొలువైన గణపతికి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రధాన అర్చకులు గణనాథునికి ప్రత్యేక పూజలు వేద మంత్రాక్షలతో, కాయ, కూర్పురా, హారతులు వెలిగించి పూజలు నిర్వహించారు. భక్తులంధరికి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ ప్రజలకు, భక్తులకు నిర్వాహకులు పాఠశాల ప్రాంగణంలో అన్నదాన ప్రసాదం వితరణ ఘనంగా చేశారు. అనంతరం గణనాథుని లడ్డుకు అపూర్వ రికార్డు ధర లభించింది. గణపతి లడ్డు ప్రసాదం ఆరోగ్యం సంపద, శ్రేయస్సు తెచ్చి పెడుతుందని అని భక్తులు విశ్వాసిస్తున్నారు. అయితే ఎస్ఎస్‌వి యూత్ ఆధ్వర్యంలో పవిత్రమైన లడ్డును వేలం పాటలో ప్రసాదాన్ని కొనడానికి భక్తులు పోటీపడ్డారు. కోంకల్ రవి రూ.85,100 లడ్డుని కైవసం చేసుకున్నారు. చాపల్ తాయప్ప పూల హారం, పండ్లు రూ.11000 దక్కించుకున్నారు. గిరిని శంక్రప్ప టెంకాయలు, శాలువా రూ.26,000 దక్కించుకున్నారు. వేలం పాడిన వారిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం నిమజ్జన ఉత్సవాలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళాలు, కోలాటం యువతీ, యువకులు, నృత్యాలు నడుమ శోభయాత్రను కన్నుల పండగగా నిర్వహించారు. భక్తులు రంగులు చెల్లుకుంటూ కుల, మతాలకు, అతీతంగా నృత్యాలు చేస్తూ లంబోధరుడుకి ఊరేగింపులో ముందుకు సాగారు. భక్తి పరవశంతో జై.. బోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ నినాదాలు వేశారు. మళ్ళీ రావయ్యా గణేష్ అంటూ విగ్రహాలను డప్పు, చెప్పులతో కోలాహలంగా నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎవైఎఫ్ యూత్, శాంతికి చిన్నయ్య,కోంకల్ వేంకటేశ్,ఈడిగి భిమన్న గౌడ్,కోంకల్ అంజనేయులు,కసం గారి గురు శాంతప్ప, గిరిని రవి, కె రవింద్ర,బి పరశు రాం,సి నరసింహ, ఎమ్ తిమ్మప్ప,కె అనిల్, రవి ఎమ్, జే సురేష్, కమిటీ సభ్యులు, మహిళలు యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సిసిఆర్‌టీ శిక్షణకు ఉపాధ్యాయుడు ఎంపిక

**రాజాపూర్, (బాలానగర్) సెప్టెంబర్ 8 (జనంసాక్షి) :**



నేరళ్ళపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రఫుల్లచంద్ర ఢిల్లీలో ఈ నెల 10 సెప్టెంబర్ నుండి 24 సెప్టెంబర్ వరకు జరిగే, జాతీయస్థాయి సిసిఆర్‌టీ (సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్) శిక్షణకు ఎంపికయ్యారు. ఇతను ఉత్తమ బోధన అభ్యసన పద్ధతులను ప్రదర్శించి జిల్లాస్థాయి,రాష్ట్ర స్థాయిలో కూడా మొదటి స్థానంలో నిలచారు. మహబూబ్ నగర్ జిల్లా నుండి జాతీయ స్థాయిలో కొత్త విద్యావిధానంలో భాగంగా శిక్షణ తరగతులకు ఎంపిక అయిన ఉపాధ్యాయుడు ప్రఫుల్లచంద్రను డీఈఓ ప్రవీణ్ కుమార్ ప్రశంసించారు. నేరళ్ళపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, బాలానగర్ ఎంఈఓ, పిఆర్‌టియు టీఎస్ మండల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## అంబులెన్స్‌లో మగ బిడ్డకు జన్మనిచ్చిన మాతృమూర్తి

**ఉర్కొండ సెప్టెంబర్ 8, (జనం సాక్షి)**



మండలంలోని మాదారం గ్రామానికి చెందిన శిరీష కు పురిటి నొప్పులు రావడంతో భర్త ఆంజనేయులు 108 వాహనానికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది గ్రామానికి చేరుకొని ఆమెను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా పురుటినొప్పులు అధికం కావడంతో మార్గమధ్యంలోనే ఆమెకు ప్రసవం చేశారు. శిరీష పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండటంతో నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాసులును శిరీష బంధువులు అభినందించారు.

# అసైన్మెంట్ భూమిని గుర్తించాల్సిందిగా ఆదేశాలు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్8 జనంసాక్షి**
అటవీ శాఖ గెజిట్, సెక్షన్ - 4 ప్రకారం వనపర్తి జిల్లాలో అటవీ భూమిలో ప్రభుత్వం ద్వారా ఏమైనా అసైన్మెంట్ చేసి ఉంటే అట్టి భూమిని గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ కమిటీ తో సమావేశం నిర్వహిం చారు. అటవీ శాఖ గెజిట్ ప్రాకారం అదేవిధంగా సెక్షన్ - 4 ప్రకారం గుర్తిం చిన అటవీ శాఖ భూమిలో ఇతరత్రా ఎలాంటి నిర్మాణాలు లేదా ఇతరులకు అప్పగించడానికి వీలు లేదని తెలిపారు. జిల్లాలోని అటవీ భూమిలో ఎక్కడైనా పొరపాటున అసైన్మెంట్ చేసి ఉంటే అట్టి భూమిని సర్వే నెంబరుతో సహా గుర్తించడానికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీలో ఫారెస్ట్ అధికారితో పాటు ఆర్డీఓ, ఎడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబ oధిత తహసిల్దార్‌తో కమిటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అటవీ భూమిలో అసైన్మెంట్ చేసి ఉంటే గుర్తించి అట్టి పూర్తి వివరాలను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి జిల్లాలో సెక్షన్ - 4 ప్రకారం ఉండాల్సిన అటవీ భూమి లో కొన్నచోట్ల తక్కువగా ఉందని, మరికొన్ని చోట్ల ఉండాల్సిన భూమి కంటే ఎక్కువ భూమి చూపిస్తున్నారని వీటిని సరి చేసి సర్వే ప్రకారం అటవీ శాఖకు ఉండాల్సిన భూమిని గుర్తించి ఇవ్వాల్సిందిగా కోరారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, ఎ .డి సర్వే ల్యాం డ్ రికార్డ్స్ బాలకృష్ణ, ఆర్అండ్‌బి నుండి డి.ఈ, సెక్షన్ సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కీ.శే. చర్లకొల శ్వేతా రెడ్డి ప్రథమ వర్ధంతి

**- హాజరుకానున్న బిఆర్ఎస్ ప్రముఖులు**



**జడ్చర్ల, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డా. సి. లక్ష్మారెడ్డి సతీమణి కీ.శే. శ్వేతా రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం నేడు నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం సభ్యులు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య తెలిపారు. సోమవారం బిఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య మీడియాకు తెలుపుతూ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని, మొదటగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీ పేట మండలం ఆవంచ గ్రామంలో ఉదయం 11.00 గంటలకు కీ.శే. చర్లకొల శ్వేత విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం జడ్చర్ల పట్టణంలోని ప్రేమ్ రంగా గార్డెన్స్ లో నిర్వహించే ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## నేడు కొల శ్వేతా రెడ్డి వర్ధంతి

**ఉర్కొండ సెప్టెంబరు 8 (జనం సాక్షి)**



మాజీ మంత్రి బిఆర్ఎస్ మహబూబ్నగర్ అధ్యక్షులు డా. సి. లక్ష్మా రెడ్డి సతీ మణీ సి. శ్వేతారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమము నేడు ప్రేమ్ రంగా గార్డెన్, ఫంక్షన్ హాల్, కల్వకుర్తి రోడ్డు జడ్చర్ల నందు నిర్వహించబడుతుందని మం డలం నుండి మాజీ తాజా ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఉర్కొండ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ద్యాపవీరారెడ్డి తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల కోల శ్వేతా రెడ్డి సేవలు, ఆదర్శాలు, కుటుంబానికి ఇచ్చిన తోడ్పాటు మనందరికీ మార్గదర్శ కంగా నిలిచాయని, ఈ కార్యక్రమంలో పాల్గొని ఆమెకు ఘనంగా నివాళు లర్పించాలని సందర్భంగా తెలియజేశారు.

## సైబర్ వారియర్స్‌తో జిల్లా ఎస్పీ సమావేశం



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**
జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సైబర్ వారియర్స్, డి4సి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సైబర్ వారియర్స్ గా చేస్తున్న వారి అనుభవాలు పనితీరు గురించి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న క్రమంలో ప్రజలకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం అని,సైబర్ వారియర్స్ రెగ్యులర్గా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో అవగాహన కల్పించాలనీ, అలాగే జిల్లా సైబర్ సెల్ తో సమన్వయం తో పని చేస్తూ సోషల్ మీడియాలో అనుమాదస్పద కంటెంట్ పై నిఘా ఉంచడం, డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ ఇంటలిజెన్స్ సేకరణ వంటి బాధ్యతలను కూడా సమర్ధవంతంగా చేయాలనీ, సైబర్ వారియర్స్ తమ బాధ్యతను నైతికంగా, చట్టబద్ధంగా నిర్వహించాలని ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వై. మోగిలయ్య, ఐటీ సెల్ ఎస్సై సుకూర్, డి4సి సిబ్బంది, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాపై ఫిర్యాదు



**రాజాపూర్, సెప్టెంబర్ 8(జనంసాక్షి) :** మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యాక్రమం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. సమీర్ అనే భూమి యాజమాని తన భూమిని ఇసుక మాఫియా గుంతల మయం చేసి ఇసుకను తయారు చేస్తున్నారు అని, అక్రమంగా ఇసుకను టిప్పర్లలో ట్రాక్టర్లలో మా భూమి సర్వే నంబర్ 355,356,373,374,375,376,377 ల నుండి రవాణా చేస్తూ మొత్తం భూమిని రోడ్లు గా మార్చి ఎందుకు పనికి రాకుండా మారుస్తున్నారని నందిగామ గ్రామానికి చెందిన బిక్షపు ఆంజనేయులు, బిక్షపు వెంకటేష్ లు ఇసుక ఫిల్టర్లు నడుపుతున్నారని గతంలో పోలీసులకు పిర్యాదు చేసిన వారు పట్టించుకోక పోవడంతో ప్రజావాణిలో తహశీల్దార్ కు సోమ వారం ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రతి రోజు ఇటు నందిగామ, రాజాపూర్ కు చెందిన అక్రమ ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమీర్ తరపున గిరీష్ ఫిర్యాదు చేశాడు.





# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి





**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 8(జనం సాక్షి)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 55 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 8 జనంసాక్షి**

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధి ంచిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజా వాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని



అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 44 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికా రులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉషు మార్షల్ ఆర్ట్స్ క్రీడలో విద్యార్థుల ప్రతిభ





**చిలప్ చెడ్,08సెప్టెంబర్ జనంసాక్షి :**

మార్షల్ ఆర్ట్స్ వంటి యుద్ధ క్రీడల్లో విద్యార్థులు రాణించడంతో మంచి భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశాలు మెరుగుగా ఉంటాయని ఎంపీడీవో ప్రశాంత్, ఎస్ ఐ నర్సింలు, ఎంఈవో విట్టల్, పరశురాం రెడ్డి లు అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రమైన చిలప్ చెడ్ లోని గల రైతు వేదికలో ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఉష్న క్రీడ ఉమ్మడి మెదక్ జిల్లా పోటీలు నిర్వహించారు. పోటీలు మెదక్ సిద్దిపేట సంగారెడ్డి జిల్లాలకు చెందిన సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను పి.డి పూర్ణచందర్, ఊషూ అసోసియేషన్ మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ పోచయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో శ్యామ్ కుమార్, పిడి విజేత, గ్రాండ్ మాస్టర్ వినోద్, సాజిద్, మాస్టర్లు లక్ష్మణ్, రాజు యాదవ్, సద్దాం, మహేష్ గౌడ్, రాములు, మురళి, నవీన్, రాజు, షాదుల్ల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### - డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**




ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే న్యాయం దక్కుతుందని నారాయణపేట జిల్లా డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరీ అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు సోమవారం నారా యణపేట జిల్లా కొల్లంపల్లి, ధన్వాడ మండలములో మందిపల్లి గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ నాగేశ్వరి నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. వరకట్న వేదింపు లు,వరకట్న నిషేధ చట్టం, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహ న, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజ్ కుమార్, పంచాయత్ సెక్రెటరీస్ అంజమ్మ ,జ్యోతి, పారాలీగల్ వాలం టీర్స్ రూపిక, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### - ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా ఎస్పి.యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 12 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవల సిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. భూ తగాదా లకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు రెవె న్యూ అధికారులు సమన్వ యంతో ఫిర్యాదులను పరిష్కరించాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశా లకులోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు.



## దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఉపాధ్యాయులే

**- జిల్లాస్థాయి ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న యస్ ఆనందం**

**మానవపాడు,సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగినది. మానవపాడు మండల పరిధిలోని.. జల్లాపురం ప్రాథమిక పాఠశాలలో.. ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న యస్ ఆనందం జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంను జిల్లా కలెక్టర్ బియం సంతోష్, జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిల చేతుల మీదుగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కరం ను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఆనందంను ఘనంగా శాలువాతో సన్మానించి, పురస్కార ప్రశంసా పత్రమును అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత కనబరిచి అంకిత భావంతో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి విశిష్ట సేవలు అందించిన వారిగా గుర్తిస్తూ.. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము ప్రధానం చేస్తూ, ప్రశాంశ పత్రం జ్ఞాపికతో సన్మానించడం జరిగినదని డిఇఓ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు యస్ ఆనందం మాట్లాడుతూ నా యొక్క బోధన ప్రతిభను గుర్తించి జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ప్రశంస పత్రం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని.. నా వృత్తి సేవలో ఎప్పటికీ విద్యార్థులకు విశిష్ట సేవలు అందిస్తానని ఆయన అన్నారు.

## పోలీస్ ప్రజావాణిలో 14 ఫిర్యాదులు

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**

ప్రజావాణి కార్యక్రమంలో 14 ఫిర్యాదులను స్వీకరించిన స్వీకరించినప్పుడు జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అన్నారు. ప్రజా వాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వాటి సత్వర పరిష్కారమే లక్ష్యంగా, బాధితులకు చట్ట ప్రకారం న్యాయం చేయడానికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 14 ఫిర్యాదులను స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి, బాధితుల సమస్యలను చట్టపరంగా వీలైనంత తొందరగా పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారి వినతలు, ఫిర్యాదులు స్వీకరించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం మరింత పెంచాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు ఆన్లైన్లో పొందుపరుస్తూ,ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 5, గొడవలకు సంబంధించి 2, ప్లాటుకు సంబంధించి 3, పొలంకు దారి అడ్డగింత సంబంధించి 1, ఇతర అంశాలకు సంబంధించి 3 ఫిర్యాదులు రావడం జరిగిందనీ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు.





# విద్యార్థులకు మార్గదర్శకులు గురువులే

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**



విద్యార్థులకు మార్గదర్శకులు గురువులేనని, సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యా యులు అభినందనీయులని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షనల్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవంలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో దేశ అభివృద్ధి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో పదవ తరగతి-2025 ఫలితాల్లో రాష్ట్రంలో 32వ స్థానం నుండి 26వ స్థానానికి చేరి 10.36% వృద్ధి సాధించి oదని, ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులను అభినందిస్తూ,మరింత నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, యూట్యూబ్ తదితర వనరుల ద్వారా సులభంగా అర్థమయ్యే విధంగా బోధన చేయాలన్నారు. ప్రతి టీచర్ 10 మంది విద్యార్థులను అడాప్ట్ చేసుకొని మోటివేట్ చేసి వాళ్ళను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి వారం రెండు పాఠశాలలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. పాఠాలను సరిగ్గా అర్థం చేసుకోలేని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి, మంచి ఫలితాలు సాధించాలన్నారు. గద్వాల ప్రాంతంలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నతమైన విద్యతో పాటు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. గద్వాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సమాజంలో అత్యున్నత స్థానాలను సాధిస్తూ, గొప్ప ప్రేరణగా నిలిచారని ,ఎస్బీఐ చైర్మన్ కూడా ఆ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. విద్యా ప్రగతికి ఉపాధ్యాయుల సూచనలను స్వీకరించి, వాటిని కార్యరూపంలోకి తీసుకొస్తామని తెలిపారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల కృషి వల్ల విద్యార్థులు మెరుగైన విద్యతో పాటు క్రమశిక్షణలో అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. భారతదేశానికి రాష్ట్రపతి అయిన వారు కూడా తమ గురువుల సూచనలు పాటిస్తూ ఉన్నతస్థాయి సాధించారని,ఇది ఉపాధ్యాయుల పాత్రను ప్రదర్శిస్తుందని చెప్పారు. ప్రపంచ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థుల జీవితాల్లో వారు బోధించే ప్రతి విద్య విలువ అత్యంత ముఖ్యమని అన్నారు. గద్వాల ప్రాంతం ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉండేదని, ఉపాధ్యాయుల కృషి వల్ల అక్షరాస్యత,విద్యా ప్రమాణాల్లో ఉన్నత స్థాయి సాధించబడిందని గుర్తు చేశారు. గట్టు మండలం భారతదేశంలో వెనుకబడిన ప్రాంతాల్లో ఒకటి అయితే,ఈరోజు అక్షరాస్యత మెరుగుపడుతూ ముందుకు వెళ్తుందని తెలిపారు. మట్టిలో మాణిక్యం ఉన్నట్టే, గ్రామీణ ప్రాంతంలోని ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీసి ఉత్తమ స్థాయికి తీసుకువచ్చారని అన్నారు.ప్రతి రంగానికి ఒక గురువు ఉంటారని అన్ని రంగాల్లో ఉన్నతంగా అభివృద్ధి చెందడానికి గురువుల తోడ్పాటు అవసరమని అన్నారు. గురువులు సమాజానికి అవసరమయ్యే భావిభారత పౌరులను తీర్చిదిద్దే విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి చేయాలన్నారు.గద్వాల జిల్లాలో 55 మంది ఉత్తమ ఉపాధ్యాయులను, పదవ తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించడానికి కృషి చేసిన 10 పాఠశాలల ఉపాధ్యాయులకు కలెక్టర్,గద్వాల శాసనసభ్యులు వారికి ప్రశంస పత్రం, మేమెంటో, శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వయోజనవిద్యా శాఖ మార్గదర్శిని పుస్తకం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కుట్ర వల్లనే యూరియా కొరత



**వనపర్తి,సెప్టెంబర్08 (జనంసాక్షి):**
రాష్ట్రంలో కృత్రిమ యూరియా కొరత సృష్టించి, రైతులను బజార్ పాలుజేయడం వెనుక వెనుక ప్రభుత్వ కుట్ర దాగివుందని బీఆర్ఎస్ మీడియా సెల్ జిల్లా నందిమల్ల అశోక్ కన్వీనర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఒక్క అభివృద్ధి పని జరుగలేదని రోడ్లపై తట్టెడు మట్టి వేయలేదని కాని రాష్ట్ర ప్రజలపై మాత్రం రూ.2 లక్షల రూ.50 వేల కోట్ల అప్పులు మోపారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలు, యువత గణేష్ నిమ్మజనంతో ప్రభుత్వంపై తమ అసంతృప్తి, ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తూ తద్దినానికి నాంది పలికారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా నిత్యం డైవర్షన్ పాలి టిక్స్ చేసుకుంటూ ప్రజలను మభ్య పెడు తున్న విధానంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నా రని విమర్శించారు. సన్నాలు ఎక్కువ పండిస్తున్న రైతులకు బోనస్, మద్దతు ధర ఎగ్గొట్టాలని ప్రభు త్వం దురాలోచన అని అశోక్ అన్నారు. దీనికి ఇప్పటికీ రూ. 1100కోట్ల బోనస్ పెండింగ్ పెట్టడం నిదర్శనం అని అన్నారు. డిల్లీకి 54సార్లు పర్యటన చేసిన ముఖ్యమంత్రి రాష్టానికి 8.4లక్షల టన్నుల యూరియా కేంద్రం కేటాయించిన ఉన్నా కేవలం 5.2లక్షల టన్నుల యూరియా మాత్రమే దిగుమతి చేసుకొని అదనపు యూరియా కోసం ఏనాడు ప్రభుత్వంతో సి.ఎం మాట్లాడలేదని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని నందిమల్ల అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా ప్రజా సంక్షేమం,అభివృద్ధి కోరుకునే ప్రభుత్వం అయితే స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని నందిమల్ల అశోక్ డిమాండ్ చేశారు. పార్టీ ఉపాధ్యక్షులు నీలస్వామి , మాజీ మండల వైస్ చైర్మన్ చంద్రశేఖర్, యువత అధ్య క్షులు సూర్య వంశం. గిరి,మైనార్టీ అధ్యక్షులు జోహె బ్ హుస్సే న్, మండల యువత అధ్యక్షులు చిట్యాల.రాము, వెంకటేష్ సాగర్,తోట.శ్రీను పాల్గొన్నారు.

**ఖిల్లాలో యూరియ కోసం రైతుల ధర్నా**

**- రెండు రోజుల్లో యూరియ బస్తాలు అందిస్తాం**

**- తహశీల్దార్ సుగుణ**



**ఖిల్లా ఘనపురం సెప్టెంబర్, 8 (జనం సాక్షి) :**
మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు రోడ్డెక్కిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసింది. గత పదిహేను రోజులుగా రైతులు యూరియా కోసం పడి గాపులు కాస్తున్నారు. అరకొర యూరియా బస్తాలు సంబంధిత అధికారులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఒక ఎకరం ఉన్న రెండు బస్తేలే ఇస్తున్నారు పది ఎకరాలు ఉన్న రైతుకి రెండు బస్తాలే ఇస్తున్నారని రైతులు వాపోయారు. సోమవారం సింగల్ విండో కార్యాలయ రైతులు యూరియా తీసుకోవడానికి రావడం జరిగింది. కార్యాలయంలో యూరియా బస్తాలు లేకపోవడంతో రైతులు నిరాశకులోనై ఘనపురం నుండి మహబూబ్ నగర్ వెళ్లే ప్రధాన రోడ్డుపై ధర్నా పునుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ధర్నా యూరియా కావాలంటూ రోడ్డుపై బేటాయించి నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న వ్యవసాశాఖ మండల అధికారి మల్లయ్య ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడానికి ప్రయత్నం చేసిన రైతులు వినకపోవడంతో తహశీల్దార్ సుగుణ ధర్నా స్థలానికి చేరుకొని రైతులకు సర్ది చెప్పారు. రెండు రోజుల్లో ప్రతి రైతుకు యూరియా బస్తాలు అందిస్తామని భరోసా కల్పించడం తో రైతులు ధర్నాను విరమించారు.

**యూరియా కోసం రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు**

**- మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట నియోజకవర్గంలోని రైతులె వ్వరు యూరియా గురించి ఆందోళన చెందవద్దని, సరిప డా యూరియా అందుబాటులోకి వస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ .సదాశివ రెడ్డి తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడు తూ పోయిన ఏడాది వానాకాలంలో 4039 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ జరిగిందని తెలిపారు. ఈ ఏడాది నేటి వరకు 5000 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. పోయిన సంవత్సరం కన్నా ఈ సంవత్సరం వరి సాగు పెరిగిందన్నారు. దానికి తగ్గట్టుగానే యూరియా పంపి ణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు అలా చేయవద్దని తమ అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో మాట్లాడి నారాయణ పేట రైతులకి సరిపడా యూరియా పంపిణీ చేయాలని కోరారని తెలిపారు. మంత్రి సానుకూ లంగా స్పందించి రెండు మూడు రోజుల్లో మరిం త యూరియా సరఫరా చేస్తామని హామీ ఇచ్చా రని, కావున రైతులెవ్వరూ ఆందోళన చెందవద్దని, అందరికీ యూరియా అంది స్తామని భరోసా ఇచ్చారు. మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు, డైరెక్టర్లు శరణప్ప, బాలరాజ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శంకర్, వెంకటప్ప, శేఖర్, సాయి రెడ్డి, రాములు, యాదయ్య, జలీల్ బేగ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**యూరియా కోసం నిరీక్షణ - రైతులకు తప్పని తిప్పలు**



**ఊర్కొండ సెప్టెంబరు 8 (జనం సాక్షి)**
మండలములో రైతులు ప్రస్తుతం వరి,మొక్క జొన్న పంటలకు అత్యవసరమైనది యూరియా దాని కోసం నానా పాట్లు పడుతున్నారు. తెల్లవారు జామునే రైతులు ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద క్యూలో నిలబడ్డరు.ఒక్కో రైతు ఆశలు పెట్టుకున్నా అందరికీ తగినంత యూరియా దొరకడం లేదని గంటల తరబడి ఎండ వాన అనక క్యూలో నిల బడినా ఒక్కో రైతులు రెండు బస్తాలు ఇవ్వడంతో సరిపోక నానా తిప్పలు పడుతు న్నామని రైతులు వాపోయారు. పంటల కాలం కీలక దశల్లో తగినంత యూరియా వెంటనే అంది ంచకపోతే పంటలు వాడిపోతాయని.మా కష్టాలు వృథా అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**యూరియా కోసం రైతుల రాస్తారోకో**

**- ఓటీపీ విధానాన్ని తొలగించాలి**

**- తెల్లవారుజామున నుండి పడిగాపులు**








**నంగునూరు, సెప్టెంబరు 8 (జనం సాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో యూరియా కోసం మళ్ళీ రైతులు రోడ్లు ఎక్కే దుస్థితి వచ్చిందని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులు అసహనం వ్యక్తం చేశారు. యూరియా పంపిణీలో ఓటీపీ విధానాన్ని తొలిగించి, జిరాక్స్ పత్రాలను తీసుకుని టోకెన్లను జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా వద్ద రైతులు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేశారు. సుమారు ఇరువై నిమిషాల పాటు నిర్వహించిన రాస్తారోకోతో రోడ్డుకు ఇరువైపులా వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి.



# ప్రతి తండాకు రోడ్డు సౌకర్యమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 08 (జనం సాక్షి)** ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని మినీసమావేశ మందిరంలో గిరిజనశాఖ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారుల సౌకర్యంలేని గిరిజన తండాలలో రహదారులకు (కనెక్టివిటీ) అనుసంధానమైయేలా ఎస్టీ – ఎస్‌డిఎఫ్ నిధులతో చేపట్టబోయే రహదారి నిర్మాణాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

రోడ్డు కనెక్టివిటీ లేని గిరిజన తండాలను గుర్తించి, వాహనాలు కూడా నడవలేని రోడ్లకు, ముఖ్యంగా పీడబ్ల్యుడి రోడ్ల నిర్మాణానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం ఎస్టీ – ఎస్‌డిఎఫ్ నిధులను వినియోగించాలని, తక్షణమే సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని, టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి, పనులు ప్రారంభించాలి అని ఆదేశించారు. ప్రతి తండాకు అవసరమైన రహదారి పొడవు, అంచనా వ్యయం,సాంకేతిక సమస్యలపై వివరమైన నివేదికలను రెండు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించారు. తక్షణం అమలు చర్యలు ప్రారంభించాలని సూచించారు. వర్షాకాలంలో రహదారులు సరిగా లేకపోవడం వలన గిరిజన కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టిజిఈ డెబ్ల్యు ఐ డి సి ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను కూడా సమీక్షించారు. అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, కళాశాలలు ,పాఠశాలల్లో టాయిలెట్స్, నిర్మాణం వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు . ఈ సమావేశంలో గిరిజన శాఖ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ రాజ్, విద్యాశాఖ, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



- ప్రజావాణికి 156 ఫిర్యాదులు

**మహబూబ్ నగర్, బ్యూరో సెప్టెంబర్ 08 (జనం సాక్షి ) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి 156 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ డా. ఏనుగు నరసింహ రెడ్డిలకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండిం గ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



56 దరఖాస్తులు స్వీకరణ

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):**

ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్ వివిధ సమస్యలపై ప్రజల నుండి 56 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసమే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు త్వరితగతిన సమస్యలు పరిష్కరించి ప్రజలకు ప్రజావాణి పై ఒక నమ్మకాన్ని ఏర్పరచాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ ద్వార బ్రతికే అవకాశాలు మెండు : డాక్టర్ రాజేష్

**సంగారెడ్డి, సెప్టెంబర్ 08 (జనం సాక్షి)** ఊపిరి ఆగి ప్రాణం పోవడానికి సెకండ్ కూడా పట్టదు. కాబట్టి ఎటువంటి ఎమర్జెన్సీ అయినా వచ్చినప్పుడు వెంటనే ప్రథమ చికిత్స తీసుకోవడం ఎంతో ముఖ్యం. సిపిఆర్ ద్వార మనిషి బ్రతికే అవకాశాలు పెరుగుతాయని హోప్ న్యూరో ఆస్పత్రి డాక్టర్ రాజేష్ తెలిపారు. హోప్ న్యూరో కార్డియాటిక్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి ఆదేశాల మేరకు సోమవారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన మునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాడల్ పాఠశాలలో విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రతి వ్యా ధికి కొన్ని ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్స్ ఉంటాయి అవి పాటిస్తే ఒకరి జీవితాన్ని కాపాడవచ్చు ని మరి అలాంటప్పుడు అటువంటి ప్రథమ చికిత్సా ప్రక్రియను తెలుసుకోవడం ఎంతో అవసరమే కదా అని అన్నారు. సిపిఆర్ ప్రక్రియ ద్వారా మనిషి బ్రతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.




**పెద్దవారిలో సిపిఆర్ ప్రక్రియని ఎలా కొనసాగించాలి....?**

ముందుగా మీ మడమను వారి ఛాతి యొక్క మధ్య భాగం లో ఉంచి రెండవ చేతిని మొదటి చేతి మీద ఉంచి వేళ్ళను లాక్ చేయండి. ఇలా చేసినప్పుడు మీ భుజాలు చేతులు కంటే ఎత్తు లో ఉండాలి అని గమనించండి. ఇలా చేతులను సరైన పొజిషన్ లో ఉంచిన తర్వాత రెండు నుండి రెండున్నర ఇంచుల లోతు వరకు ఛాతిను కిందకు ప్రెస్ చెయ్యండి. ఇలా చేస్తున్నప్పుడు మీ మడమలు శక్తి మాత్రమే కాదు మీ శరీర బరువుని మొత్తం పెట్టాలి. చేతులు చెస్ట్ పైన ఉంచి కంప్రెషన్ నార్మల్ స్టేట్ కి వచ్చేటట్టు చేయండి. ఇదే ప్రక్రియను నిమిషానికి 100 నుండి 120 వరకు కంప్రెషన్స్ చేస్తూ ఉండండి. అంబులెన్స్ వచ్చేలోగా ఈ ప్రక్రియను కొనసాగించాల్సి ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ తలారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**భూత్పూర్ జనంసాక్షి:** మండలంలోని కప్పెట గ్రామంలో ఆదివారం ఓ మహిళ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్, స్థానికుల వివరాల ప్రకారం రేణుక (38), వెంకటస్వామి దంపతులు.వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వెంకటస్వామి గత కొంతకాలంగా మద్యం మత్తులో ఇంటికి వచ్చి భార్యతో తరచూ గొడవపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి దంపతుల మధ్య మళ్లీ ఘర్షణ జరిగింది. ఆదివారం ఉదయం రేణుక విగతజీవిగా కనిపించడంతో, పొరుగువారు పెద్ద కుమార్తె పసుల శ్రావణికి సమాచారం అందించారు. అనంతరం ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గొంతు భాగంలో గాయాల కారణంగా ఇది హత్యా? ఆత్మహత్యా? అనేది స్పష్టతకు రాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఫోరెన్సిక్ రిపోర్టులు వచ్చాక తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## మండల కేంద్రం నుండి రేవల్లి బాటను విడిపించండి

- ఎమ్మార్వోకు వినాతి పత్రం అందజేత

**ఊర్కొండ సెప్టెంబరు 8, (జనం సాక్షి) :** మండలంలోని కల్వకుర్తి– జడ్చర్ల ప్రధాన రహదారి నుండి రేవల్లి వెళ్లే డొంక బాట (నక్షబాట) బాటను కబ్జా కొరల్లో నుండి విడిపించాలని తహసిల్దార్ యూసుఫ్ అలీకి రైతులతోపాటు ఊర్కొండ మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50, 60 సంవత్సరాల నుండి నక్షబాట గుండ రైతులము వెళుతున్నామని, నేడు కొందరు 400 సర్వే భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ బాటను ఆక్రమించుకున్నారని, అంతేకాకుండా బాట నుండి వెళ్లకుండా కడిలు పాతడం జరిగిందని అన్నారు. నక్ష బాట (రేవల్లి డొంక) విడిపించి రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.

## మత్స్యకారులకు లైఫ్ జాకెట్‌లు పంపిణీ : ఎస్సై



**మల్దకల్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**

మండలంలోని తాటికుంట గ్రామంలో ఉన్న రిజర్వాయర్‌లో జీవనోపాధి మత్స్యకారులకు సోమవారం మల్దకల్ ఎస్సై నందీకర్ లైఫ్ జాకెట్లను పంపిణీ చేశారు. స్వంత ఖర్చులతో పదివేల రూపాయలతో నాణ్యతమైన లైఫ్ జాకెట్ లను తీసుకొని తాటికుంట రిజర్వాయర్ దగ్గరికి చేరుకొని చేపల వేటగాళ్లకు లైఫ్ జాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై.నందీకర్ మాట్లాడుతూ గత వారం క్రితం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు,సంధ్య దంపతులు జీవనోపాధి నిమిత్తమై చేపల వేటకై వెళ్లిన సమయంలో వారికి లైఫ్ జాకెట్‌లు లేకపోవడంతో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. అలాంటి సంఘటనలు మరోసారి జరుగకుండా గ్రామానికి చెందిన చేపల వేటగాళ్లకు నా వంతుగా ఐదుమంది చేపల వేటగాళ్లకు ఐదు జతల లైఫ్ జాకెట్‌లు ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా చేపల వేట కై వెళ్లిన సమయంలో నీటి ప్రవాహాన్ని గమనించి జాగ్రత్తగా వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి,కానిస్టేబుల్ తిప్పారెడ్డి, ఇస్మాయిల్, హోంగార్డు శ్రీను, మత్స్యకారులు గోపాల్,కుర్వ వెంకటన్న, బడెన్న,భీముడు తదితరులు ఉన్నారు.

## నేడు చాకరిమెట్ల హుండీ లెక్కింపు

**శివ్వంపేట సెప్టెంబర్ 8 జనంసాక్షి:** ఉమ్మడి మెదక్ జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోని సహకర ఆంజనేయ స్వామి దేవస్థానం హుండీ ని ఈ నెల 9 న మంగళవారం ఉదయం 11 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల నేతృత్వంలో, భక్తుల సమక్షంలో హుండీలు విప్పి లెక్కించడం జరుగుతుందని ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ ఆంజనేయ శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి అధికారులు, హుండీ కౌంటింగ్ కు సకలంలో విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నామన్నారు.





## రాజీ మార్గంతో కేసుల సత్వర పరిష్కారం

- 13న జాతీయ లోక్ అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** రాజీ మార్గంలో కేసుల సత్వర పరిష్కారం కోసం ఈనెల 13న శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయ సేవ సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గాన కేసులను పరిష్కరించుకొని సత్వర న్యాయం- సమన్యాయం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో సంగారెడ్డి ,జహీరాబాద్, జోగిపేట్, నారాయణఖేడ్, అదాలత్ నిర్వహిస్తున్నామని, దీనిని ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి .భవాని చంద్ర కోరారు.

## కరెంటు షాక్ కొట్టి యువకుడు మృతి

**మల్దకల్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**



మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామ శివారులో ఐజ పట్టణానికి చెందినప్రవీణ్ గౌడ్ (24) అనే వ్యక్తి విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. నాగర్ దొడ్డి శివారులో 4 ఎకరాల తన వ్యవసాయ పొలంలో విద్యుత్ తీగతెగిపడింది. ట్రాన్స్ఫారం అఫ్ చేసి పని చూసుకొని తరవాత మళ్ళీ ట్రాన్స్ఫర్మర్ ఆన్ చేయడానికి వెళ్లగా సోమవారం మధ్యాహ్నం గంటల సమయ ంలో ప్రమాదవశత్తు కరెంటు షాక్ కొట్టి చనిపోయాడు. మృతి దేహాన్నిగద్వాల్ హాస్పిటల్ తరలించారని సమాచారం. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు రాలేదని వారు తెలిపారు.

## అపవాదు మాకు... ఆర్భాటాలు మీకా... : బిఆర్ఎస్

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :** లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాళేశ్వరం ప్రాజెక్టు మీద సీబీఐ విచారణ కోరి, కేసీఆర్, హరీష్ రావుల మీద నిందలు మోపిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్ కు నీళ్లను తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని, అపవాదులు బీఆర్ఎస్ పార్టీకి, ఆర్భాటాలు. శంకుస్థాపనలు కాంగ్రెస్ పార్టీకా అంటూ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ విమర్శించారు. ఎమ్మెల్యే క్యాంపు..కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం కుంగిందని దుష్ప్రచారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి మూసి ప్రక్షాళనకు రంగం సిద్ధం చేశారు. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్ కు గోదావరి నీళ్లు తరలించే ప్రక్రియ మొదలవుతుందన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఎప్పటికైనా ధర్మం. న్యాయం విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మోహన్ లాల్, చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, ప్రభాకర్ వర్మ, కొండం రవీందర్ రెడ్డి, శ్రీహరి యాదవ్, ప్యాక్స్ చైర్మన్ కనకరాజు, సదానందం, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, పర్శరాములు, మేరుగు మహేష్, శ్రీనివాస్ రెడ్డి, ఇరుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత..
సమాజంలో ఎంతో గౌరవ ప్రదమైనది ఉపాధ్యాయ వృత్తి. : ఎంఈఓ మంజులా దేవి..

**జడ్చర్ల, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** ఉపాధ్యా యులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు జడ్చర్ల మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం ఎంఈఓ మంజులా దేవి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో చైర్ పర్సన్ పుష్పలత హాజరై 12 మంది ఉత్తమ ఉపా ధ్యాయులను సన్మానించారు. అనంతరం మేమెం టోలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భ ంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలని, విద్యార్థులను ప్రతి సబ్జెక్టు లో ఉన్నత స్థానాల్లో నిలబట్టేందుకు ఉపాధ్యా యులు నిరంతరం కృషి చేయాలన్నారు. ముందు గా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభి ంచిన ఎంఈఓ మంజులా దేవి మాట్లాడుతూ స మాజంలో ఎంతో గౌరవ ప్రదమైనది ఉపాధ్యాయ వృత్తి అని, ఈ వృత్తిలో అంకితభావంతో సేవలు అందించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై పుర స్కారాన్ని పొందుతున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ అభినందించారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ బాగా పనిచేసే మండల విద్యాశాఖకు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సారిక, నాయకులు నిత్యానందం, అశోక్ యాదవ్, వెంకటయ్య, కౌన్సిలర్లు రాజు, రమేష్, ఎంఎన్ఓ జగదీష్, గజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు అనంతప్ప, లక్ష్మి, మారేపల్లి శ్రీనివా సులు, చంద్రకళ, వెంకట్ రెడ్డి, తదితర ఉపా ధ్యాయ సంఘాల బాధ్యులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కంది రైతుకు కష్టాలు



**మానవపాడు సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, మానవ-పాడు గ్రామ శివారులో ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల పంట మొత్తం చేతికి రాకపోవడంతో గంగు శ్రీకాంత్ రెడ్డి తమ కంది పంటను ఏమి చేయాలో అర్థం కాలేక గొర్రెలు మేపడానికి ఇవ్వడం జరిగిం దని ఆయన సోమవారం అన్నారు. రెండు ఎకరాలు కంది పంటను వేయడం జరిగిం దని.. అధిక వర్షంలో తమ పంట పూర్తిగా దెబ్బ తినడంతో.. ఎకరాకు రూ 30,000 చొప్పున రెండు ఎకరాలకు రూ 60,000 నష్టపోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రైతు గంగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. పంట నష్టం జరిగిన ప్రాంతాలను సర్వే చేసి.. బాధిత రైతులకు తక్షణమే నష్ట పరిహారం అందించాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు. అప్పులు చేసి పంటలను కాపాడుకునేందుకు రైతులు విశ్వప్రయత్నం చేస్తున్న ఫలితం కనిపించడం లేదని పంట చేతికందే సమయానికి అధిక వర్షాల వల్ల పంట లాభం చేకూర్చడం లేదని దీంతో తీవ్రంగా నష్టం వాటిల్లుందని ఆయన బాధను మీడియాకు తెలిపారు. కంది రైతులు ఆందోళన బాధను తెలియపరుస్తూ.. ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.

## అభ్యాస పత్రాల సాధనతో విద్యార్థుల ప్రగతి మెరుగు



**కృష్ణ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మురహ రిదొడ్డిలో గుడే బల్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. పర్యవేక్షణలో భాగంగా 2వ తరగతి తెలుగు భోదిస్తున్న తరగతిని పరిశీలించారు. ఇందులో రంగు, రంగుల పూలు అనే పాఠమును విని పిల్లలతో ఇంటరాక్ట్ అయి వారితో బోర్డుపై రాసిన సరళ పదాలను అడిగి, చదిపించి సమాధానాలను రాబట్టి, విద్యా ర్థుల అభ్యాసన పుస్తకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న ఉపాధ్యాయులు యం.ఆర్.అజయ్,కుమారి ఆకాంక్ష పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ వినతి



**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి)**

ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్ టి రాజేష్, లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న వికాస్ ఒకేషనల్ కళాశాలకు పర్మిషన్ లేకుండా నడుస్తున్న పట్టించుకునే పరిస్థితి లేదని. అనేకసార్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి వినతి ఇచ్చిన పట్టించుకోకపోవడం లేదని కళాశాల అనుమతులు రాకముందే విద్యార్థుల ను కళాశాలలో చేర్చుకొని ఎగ్జామ్స్ రాయిం చారని అన్నారు. తక్షణమే కళాశాల కళాశా లపై చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గొల్ల శంకర్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అఖిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐనాపూర్ పోలింగ్ కేంద్రం పరిశీలన

**కృష్ణ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్ల జాబితా సోమవారం ఎంపీడీవో విజయలక్ష్మి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలు మేరకు మండలం పరిధిలోని ఐనాపూర్ పోలింగ్ స్టేషన్ జాబితాలో గ్రామపంచాయతీలో పరిశీలిం చారు. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా గ్రామంలో ప్రజలు వివిధ పార్టీ నాయకులు ఈనెల లోపు తెలుపవచ్చుని ప్రజలు వివిధ పార్టీల నాయకులతో నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.



# 10న తుది ఓటరు జాబితా విడుదల



**– మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :**
జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జెడ్పీ సీఈఓ వెంకటరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలి**

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8(జనంసాక్షి):**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎంపీటీసీలు, జడ్పీటిసిల వారిగా 1224 పోలింగ్ కేంద్రాల్లో ఫోటోలతో కూడిన ఓటర్ జాబితాను సిద్ధం చేసి ఎంపిటిసిల పోలింగ్ కేంద్రాల వారిగా సోమవారం ప్రచురించడం జరిగిందని, ఎంపీటీసీలు, జడ్పీటిసిల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ల జాబితా తయారీతో పాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి ఎంపీటీసీల, జడ్పీటిసిల ఎన్నికల ఓటర్ జాబితా షెడ్యూల్ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 6వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్‌ను కలెక్టర్ వివరిస్తూ ఈనెల 8న జిల్లా స్థాయి, మండల స్థాయిలో రాజకీయ పార్టీ నేతలతో భేటీ మండల స్థాయి రాజకీయ పార్టీ నేతలతో ఎంపిడిఒల భేటీ, ఈనెల 8 నుంచి 9 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, క్లెయిములు, అభ్యంతరాల పరిష్కారం వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకొని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎంపీటీసీలు, జడ్పీటిసిల ఎన్నికల అంశాలు ఏమైనా ఉంటే వాటిని సమావేశం లో తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని తద్వారా రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా పై విశ్వాసం కలుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే ఓటర్ల జాబితా అభ్యంతరాలను నేటి నుంచి 9వ తేదీ వరకు అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలన్నారు. ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో రాష్ట్ర వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని ప్రతి ఓటర్ తన ఓటు హక్కును జాబితాలో ఉందో లేదో తెలుసుకునే అవకాశం రాష్ట్ర ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామపంచాయతీలు, 214 ఎంపీటీసీ స్థానాలు,20 జడ్పిటిసి స్థానాలు,1224 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రకారం 6,47,342 ఓటర్లు ఉన్నారని, అందులో 3,23,015 మంది పురుషులు,3,24316 మంది మహిళా ఓటర్లు,11 మంది ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన జడ్పిటిసి ఎంపిటిసిల ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల అభ్యంతరాల షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 10వ తేదీన ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు కలెక్టర్ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో వివిధ గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**రేపు తుది ఓటరు జాబితా : అదనపు కలెక్టర్ శ్రీను**



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** జెడ్పీటీసీ, ఎంపీ టీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ ఎస్ శ్రీను తెలిపారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమ వారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అద నపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పుటి కే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిం దని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యం తరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట ఈ నెల 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీ య పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం, బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సాయిబన్న, బిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, సిపిఎం నాయకులు వెంకట్రాంరెడ్డి, బి.ఎస్.పి నాయకులు బొదిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం**



**మల్దకల్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**
త్వరలో జరగనున్న ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి సోమవారం రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. తుది పోలింగ్ కేంద్రాల జాబితా ఈనెల 10వ తేదీన ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు తిరుపతి రెడ్డి, బంగి గోవిందు, వీరేష్ గౌడ్, ఎంపీఓ రాజశేఖర్,సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఓటర్ జాబితాపై అభ్యంతరాల స్వీకరణ**

**కృష్ణ, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ఓటర్ జాబితాపై,పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను స్వీకరించారు. సోమవారం కృష్ణ మండల కార్యాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మి అధ్యక్షతన రాజకీయ నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపిటిసి, జెడ్పీటీసీ ఓటర్ లిస్టు జాబితా పోలింగ్ స్టేషన్లపైన అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచిం చారు. సమావేశంలో ఎంపీడీఓ విజయలక్ష్మి మాట్లాడుతు తుది ఓటర్ జాబితాను అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, పోలింగ్ కేంద్రాల జాబితా,ఈ నెల 10వ తేదీన ప్రకటిస్తామని తెలిపారు. వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.






**ఓటరు జాబితలో అభ్యంతరాలు ఉంటే తెలుపాలి**

**- ఊర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య**

**ఊర్కోండ సెప్టెంబరు 8, (జనం సాక్షి)**
ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు 2025-రాష్ట్ర ఎన్నికల కమీషనర్, హైదరాబాద్ నోటిఫికేషన్ ప్రకారం ఊర్కొండ మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు,పోలింగ్ కేంద్రాల వివరాలపై సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా మండల పరిషత్ కార్యాలయంలో తెలియజేయాలని ఎంపిడిఓ కృష్ణయ్య తెలిపారు. ఎంపీఓ లక్ష్మణ్,సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**డ్రాఫ్ట్ ఓటర్ల, పోలింగ్ స్టేషన్ల జాబితా సిద్ధం**

**- పెరిగిన ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ స్టేషన్లు**

**- ఎంపీడీవో వేణుగోపాల్**



**నంగునూరు, సెప్టెంబరు 8( జనం సాక్షి)**
మండలంలో పెరిగిన ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ వేణుగోపాల్ తెలియజేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల అవుతుందన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తుమ్మకోలు మహేందర్ రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, చెలికాని యాదగిరి పాల్గొన్నారు.

**ఓటర్లు ముసాయిదాపై రాజకీయ నాయకులతో సమీక్ష**

**- గట్టు మండల ఎంపీడీవో చెన్నయ్య**



**గట్టు, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ముసాయిధ ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో చెన్నయ్య మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. నాలుగు బూతులు ఉన్నత పాఠశాలలో రెండు, ప్రాథమిక పాఠశాలలో రెండు బూతులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఎస్. కృష్ణ, మహబూబ్బాషాలు, ఎంపీడీవో చెన్నయ్యకి వినతి పత్రం అందజేశారు.



# తహసిల్దార్ కార్యాలయంలో రైతు ఆత్మహత్యాయత్నం

**మిడ్జిల్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** న్యాయం చేయాలంటూ మిడ్జిల్ తాసిల్దార్ కార్యాలయం లో రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. మహబూబ్నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన రైతు గజ్జల కృష్ణయ్య కు సర్వే నెంబర్ 156 లో 3 గుంటల పొలం పాస్ పుస్తకంలో నమోదు అయ్యి ఉంది. కానీ పొజిషన్ ఇవ్వడం లేదంటూ విసిగి వేసారి ఆవేదనతో తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బా విప్పి త్రాగేందుకు ప్రయత్నించగా అప్రమత్తమైన రెవెన్యూ సిబ్బంది పురుగుల మందు డబ్బాను గుంజుకొని కాపాడారు. తాసిల్దార్ రాజు రైతు కృష్ణయ్య పొలం వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకొని న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

## బడి బయట పిల్లలను బడిలో చేరిక



**మల్దకల్ సెప్టెంబర్ 8 (జనంసాక్షి)**

మండల పరిధిలోని మద్దెలబండ గ్రామ శివారులో సోమవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రకాష్ స్కూల్ టీచర్లతో కలిసి మద్దెలబండ గ్రామంలో పత్తి పొలాలలో పనిచేస్తున్న 16 మంది పిల్లలను గుర్తించి వారిని రిస్క్ చేసి పిల్లల తల్లిదండ్రులకు,పిల్లలకు కౌన్సిలింగ్ చేసి విద్య, జీవన నైపుణ్యాల గురించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ పిల్లలందరినీ కూడా మద్దెలబండ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో రీజాయినింగ్ చేయించారు. ఈ కార్యక్ర మంలో స్కూల్ హెచ్ఎం రేణుక, ఐసిపిఎస్ ప్రకాష్, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ జయన్న,పాఠశాల ఉపాధ్యాయులు ఈరన్న, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**చిలప్ చేడ్,08సెప్టెంబర్ జనంసాక్షి :**

మండలంలోని ఫైజాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తకుంట తండాలో షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. తండాకి చెందిన బానోత్ రమేష్ ఇల్లు షాట్ సర్క్యూట్‌తో నిప్పంటుకుని ఇంట్లో ఉన్న ఫ్రిజ్, టీవీ,బీరువాలో సామాన్లు, వస్తువులు, తిను బండరాలు, నాలుగు క్వింటాల బియ్యం, దుస్తులు, రూ.13 వేల రూపాయలుపూర్తిగా దగ్ధమయ్యాయి. తండా వాసులు గమనించి నీటితో మంటలను చల్లార్చారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో రమేష్ కుటుంబం కట్టుబట్టలతో బయటే ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు .విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు, పోలీసులు, విద్యుత్ అధికారు లు ఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించిన ఆర్ఐ సునీల్ చౌహాన్ బాధిత కుటుంబాన్నికి ప్రభుత్వం తరపున ఆదుకునేలా చూస్తామని తెలిపారు.



# నాగర్ కర్నూల్ నగర నూతన కార్యవర్గం ఎన్నిక



**- నగర అధ్యక్షులుగా ప్రదీప్ కుమార్, కార్యదర్శిగా ప్రసాద్ కుమార్**



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 8(జనంసాక్షి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ నగర నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ శివ శంకర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు ముఖ్య అతిథిలుగా పాల్గొని నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించారు. నగర అధ్యక్షులుగా డా. ప్రదీప్ కుమార్, కార్యదర్శిగా ఎస్. ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శిలుగా ఎ.శివకుమార్, ఎం.శివకుమార్, మల్లేష్ యాదవ్, నగర ఉపాధ్యక్షులుగా జి.మార్కండేయలతో పాటు కార్యవర్గ సభ్యులుగా మధు, శ్రీరామ్, వికాస్, జ్ఞానేందర్, రమేష్, రాకేష్ తదితరులను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థి సంక్షేమం కోసం నిరంతరం సేవ చేసే,సమాజ మార్పుకు తోడ్పడే నాయకత్వాన్ని ఏబీవీపీ తయారు చేస్తుందని అన్నారు. నాగర్ కర్నూల్ శాఖ నుంచి వస్తున్న ఈ నూతన నాయకత్వ బృందం విద్యార్థి హక్కుల కోసం పోరాడుతుందనే నమ్మకం ఉందని అన్నారు. నూతన కార్యదర్శిగా ఎన్నికైన ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా శాఖ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్య లపై పోరాటం చేస్తూ, విద్యార్థుల్లో జాతీయత భావన బలపడేలా కృషి చేస్తానని చెప్పారు. క్రమ శిక్షణ, సేవా దృక్పథంతో విద్యార్థుల సేవలో నిరం తరం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, జిల్లా కేలో భారత్ కన్వీనర్ రమేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొనారు.

## అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ర్యాలీ






**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులతో జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాంగణం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. చదువు ప్రాముఖ్యతను తెలిపే ప్లే కార్డ్స్ ను ప్రదర్శిస్తూ, స్లొగన్స్ ఇస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ ఉప సంచాలకులు ఏ.శ్రీనివాస్ రెడ్డి, సిఎంఓ సుధాకర్ రెడ్డి, వయోజన శాఖ సిబ్బంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంటలకు, పశువుల కొట్టాలకు సోలార్ ఫెన్సింగ్ ఇవ్వాలి

**- పరకాల తిరుపతిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు**



**నంగునూరు, సెప్టెంబరు 8( జనం సాక్షి)**

కోతులు, అడవి పందుల బెడద నుంచి పంటలను రైతులు రక్షిం చీలుగా సోలార్ ఫెన్సింగ్ ను ఉచితంగా ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి కోరారు. కోతుల బెడద వల్ల తీవ్రంగా దెబ్బతిన్న పత్తి పంటలను సోమవారం పరిశీలించారు. నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో కోతులు, అడవి పందుల బెడద తీవ్రంగా ఉందన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పత్తి సాగు, వరి పంట, మొక్కజొన్న పంటలను కోతులు ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. వీటి నుంచి పంటలను రక్షించేందుకు రైతులకు సోలార్ కంచె(ఫెన్సింగ్)లను ఉచితంగా ఇవ్వాలని కోరారు. వీటికి తోడు కుక్కల బెడద పెరిగి పశు సంపదకు ప్రమాదం ఏర్పడిందని చెప్పారు. పదుల సంఖ్యలో కూరలు పశువులు మీద, మనుషులు మీద దాడి చేసి గాయపరుస్తున్నాయని తెలిపారు. కుక్కలు పాడి పశువులపై దాడి చేసి పాలు తాగే దుడ్డెల పై దాడి చేసి చంపి వేస్తున్నాయని వాపోయారు. కుక్కల బెడద నుండి రతుల తమ పశువులను రక్షించు కోవడానికి పశువుల కొట్టాలకు సోలార్ ఫెన్సింగ్ రైతులకు ఉచితంగా మంజూరు చేయాలని కోరారు.

## సామాజిక తనిఖీకి సిద్ధంగా ఉండాలి

**గట్టు, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** గట్టు మండలం నందు ఉపాధి హామీ పథకంలో గత సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీకి సిద్దంగా ఉండాలని ఎంపీడీవో చెన్నయ్య సోమవారం మండల కేంద్రంలో పంచా యతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో జరిగిన సమావేశంలో మాట్లాడారు. 2024 25 ఆర్థిక సంవత్సరంలో 1563 ఉపాధి పనులకు గాను ఐదు కోట్ల ఎనభై లక్షల రూపాయల పనులు జరిగాయని వాటికి సంబందించిన రికార్డులు, కొలతల పుస్తకాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.



# నియోజకవర్గంలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా ముగింపు

**వివిధ శాఖల అధికారులను సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి**



**మక్తల్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** మక్తల్ నియోజకవర్గంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎటువంటి అప్రియ సంఘ టనలు లేకుండా శాంతియు తంగా, విజయవంతంగా నిర్వహించబడిన సందర్భంలో మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్, ఆరోగ్య, పంచాయతీ తదితర శాఖల అధికారులు, సిబ్బందిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు అనేవి ప్రజల ఆధ్యాత్మికతకు ప్రతీక. ఇంత పెద్ద ఎత్తున జరిగే వేడుకలను సమన్వయం చేసి, ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు లేకుండా ప్రశాంత వాతావరణ ంలో పూర్తి చేయడం ప్రతి శాఖ అధికారుల కృషికి నిదర్శనం అన్నారు. అలాగే భవిష్యత్తులోనూ ప్రజల భద్రత, సౌకర్యాలు దృష్టిలో ఉంచుకొని ఇదే విధంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గణేష్ మండప నిర్వా హకులు, స్థానిక ప్రజలు కూడా శాంతి, సహకార భావనతో ముందుకు రావడం పట్ల మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణలో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలి



సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులది

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు సెప్టెంబర్8(జనంసాక్షి)**

ప్రస్తుత సమాజంలో మత్తుపదర్థాల వినియోగం ఒక జటిల సమస్యగా మారిందని మత్తు పదార్థాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరీతోష్ పంకజ్ అన్నారు. పటాన్చెరువు నియోజకవర్గం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు పటాన్చెరువు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరుల ను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని అన్నారు.తన తండ్రి ఒక ఉపాధ్యాయుడని.. సమాజంలో ఒక విద్యార్థి పౌరుడుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదం డ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఉత్తమ భవిష్యత్తును అందిస్తారని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను ఉత్తమ బోధన చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్‌ను ప్రశంసించారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రతి నెల సైబర్ క్రైమ్ లు ఎక్కువ సంఖ్యలో నమోదు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకుల ఓటీపీలు, డిజిటల్ అరెస్టులు, స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాలు లక్షల రూపాయలు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఎవరైనా ఇలాంటి పేర్లతో ఫోన్లు చేస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని.. వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి పటాన్చెరులో పాలిటెక్నిక్ కళాశాల తరగతుల సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు బోధించాలని, క్రీడల పై ఆసక్తి పెంపొందిం చేలా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, రెసిడెన్షియల్ కళాశాలలో, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసి బడుగు బలహీన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారని అన్నారు. అనంతరం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున నగదు పారితోషకాన్ని అందించి అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రభాకర్, రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవా నందం, యాదగిరి యాదవ్, మాజీ జెడ్పిటిసి లు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్,, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయ్ కాడి విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సీఐలు వినాయక రెడ్డి, లాలూ నాయక్, ఎంఈఓలు పీపీ రాథోడ్, నాగేశ్వర రావు నాయక్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**నంగునూరు, సెప్టెంబరు 8 ( జనం సాక్షి)**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న పీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు సి. హెచ్.రజిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. దీంతో సోమవారం ఆమెను పాఠశాలలో సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.జానయ్య అధ్యక్షతన ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రజిని, పవన్, ప్రభాకర్, శ్రీనివాస్, నర్సయ్య, రాజ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యూరియాపై ఆందోళన అవసరం లేదు

- ఆర్డీవో జయచంద్రారెడ్డి



**తూప్రాన్ సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** రైతులు యూరియాను అవసరం కొనుగోలు చేయాలని తూప్రాన్ ఆర్డీవో జయ చంద్ర రెడ్డి తెలిపారు. తెలిపార తూప్రాన్ ఆర్‌డిఓ కార్యాలయంలో ఆర్‌డిఓ జయ చంద్రారెడ్డి యూరియాపై జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ దేవ కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ యూరియాపై రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అవసరానికి తగినట్టుగా యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు తమ భూమి విస్తీర్ణానికి సరిపడ యూరియా బస్తాలు మాత్రమే కొనుగోలు చేయాలని , దానికి అనుగుణంగానే టోకెన్ జారీ చేసి యూరియా బస్తాలు పంపిణీ చేస్తున్నారని వివరించారు. రైతులు ప్రస్తుత పంట కాలానికి సరిపడ యూరియా బస్తాలు కొనుగోలు చేయాలని, ఆందోళనతో రాబోయే కాలానికి, ఎండాకాలం పంట కోసం కూడా కొంతమంది యూరియా బస్తాలు కొనుగోలు చేస్తున్నందున కృత్రిమ కొరత ఏర్పడుతుందని ఇలా చేస్తే బ్లాక్ మార్కెట్ చేస్తున్నట్టుగా పరిగణించాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో సిఐ రంగాకృష్ణ ఎస్సై శివానంద దేవ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి గంగమలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన బండారి శాంతి కుమార్

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :**

బీజేపీ సీనియర్ నాయకుడు రామచందర్ రావు నాయకత్వంలో ఏర్పాటు చేసిన నూతన రాష్ట్ర కమిటీలో మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన భాండారి శాంతికుమార్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడుగా నియమితులయ్యారు. బీజేపీలో ఒక నిజాయితీ, నిబద్ధతతో కూడిన నాయకు డిగా, గతంలోనూ పార్టీ అభివృద్ధికి తన వంతు సేవలందించిన ఘన అనుభవం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. వివిధ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు, ప్రజల మద్దతు సాధించడంలో శాంతికుమార్ విశేష కృషి చేశారు. ఈ నియామకం పట్ల రాష్ట్ర బీజేపీ వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతుం దని ఈ సందర్భంగా పలువురు భాండారి శాంతికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధిలో మరింత చురుకుగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.






## ఘనంగా ముగిసిన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

**చిలప్ చేడ్, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** మండలంలోని చిట్కుల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ప్రారంభించిన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వివిధ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పి.విట్టల్ విజేతలకు బహు మతులు పంపిణీ చేసి, క్రీడలు విద్యార్థుల శారీరక దృఢతతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తా యని పేర్కొన్నారు. ఈ క్రీడల్లో అత్యుత్తమంగా ప్రదర్శన చేసిన క్రీడాకారులను జిల్లాలో జరిగే క్రీడా పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.విటల్ అన్ని పాఠశాల ప్రధానోపాధ్యా యులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



## వీరన్నపేట స్టేజి నుండి చుంచనకోట వరకు రోడ్డు నిర్మించండి

- ప్రజావాణిలో వీరన్నపేట గ్రామస్తుల వినతి




**చేర్యాల సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** మండలంలోని వీరన్నపేట స్టేజి నుండి గ్రామం మీదుగా చుంచనకోట వరకు బీటి రోడ్డు నిర్మిం చాలని కోరుతూ సోమవారం సిద్దిపేట కలెక్టరే ట్లోని ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువజన సంఘం నాయ కుడు బంగారిగళ్ల కిరణ్ మాట్లాడుతూ.. ప్రజలు, విద్యార్థులు తమ అవసరాల కోసం పాడైన గుంతల మయంగా మారిన రోడ్డు గుండా సుమారు 3 కిలోమీటర్ల మేర రాజీవ్ రహదారి వరకు వెళ్లి చేర్యాల మం డల కేంద్రానికి, జనగామ, సిద్దిపేట ప్రాంతాలకు వెళ్లాలంటే నరకం కనబడుతుందని వాపో యాడు. వర్షాకాలం కావడంతో రోడ్డు బురద మయమై చిన్న పిల్లలు, వృద్ధులు వికలాంగులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు.

# లబ్ధిదారులకు అండగా సీఎం సహాయనిధి



**- మంత్రి వాకిటి శ్రీహరి**

**మక్తల్ సెప్టెంబర్ 08 (జనంసాక్షి)**
లబ్ధిదారులకు ఆర్థిక అండగా సీఎం సహాయనిధి అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. బొందల్ కుంట గ్రామానికి చెందిన ఎం. నర్సిరెడ్డి కి 14,500 రూపాయలు, అంకెన్ పల్లి గ్రామానికి చెందిన సావిత్రమ్మ కు 60,000, ముష్టిపల్లి గ్రామానికి చెందిన మంగలి గోవింద్ 17,000, గుడిగండ్ల గ్రామానికి చెందిన కుర్వ గోవింద్ 26,000, రుద్ర సముద్రం గ్రామానికి చెందిన హరిజన్ పద్మమ్మ 14,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం సహాయనిధి కష్టకాలంలో ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో బికెఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, కట్ట సురేష్ గుప్తా, చుక్కా ఆశిరెడ్డి, భారతసింహా రెడ్డి, రాజు, రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నర్వలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

**నర్వ సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** నర్వ మండల పరిధిలోగల ఉందేకోడ్ నాగిరెడ్డిపల్లి



గ్రామాల నుండి బీజేపీ బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ అమలు పరుస్తున్న సంక్షే మ పథకాలు చూసి ఆకర్షితులైన నాయకులు కార్యకర్తలు, మండల అధ్యక్షులు బీసం చెన్నయ్యసాగర్ ఆద్వర్యంలో,మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సహగృహమున పార్టీ కార్యాలయంలో మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. పార్టీలోకి వచ్చిన కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎన్నారై కోర్ కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.పార్టీని నమ్మి వచ్చిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు మంత్రి సూచించారు.


## ఉమా సంగమేశ్వరుడికి రుద్రాభిషేకం



**శివ్వంపేట సెప్టెంబర్ 8 జనంసాక్షి :** శివ్వంపేట మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులోని ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి జంట నగరాల తోపాటు ఉమ్మడి జిల్లా పరిధి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఉమా సమేత సంగమేశ్వరుడని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చండిక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా గణపతి పూజ జరిపిన తర్వాత మహాదేవుడికి న్యాస పూర్వక రుద్రాభిషేకం వేద మంత్రోర్చరనాల మధ్యన అత్యంత వైభవంగా జరిపారు. అనంతరం వేద పండితులు పసుపు, కుంకుమ గంధం, భస్మం, పంచామృతాలతో పుష్పాలతో అభిషేకాలు జరిపి, మహాకాల రుద్ర స్వరూపాన్ని అద్భుతం తీర్చిదిద్దారు, ఆ తదుపరి మంగళహారతి, మంత్ర పుష్పం లను పాటించారు, చివరగా అర్చకులు భక్తులకు తీర్ద ప్రసాదాల వితరణ గవించారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు గోలీపల్లి కవిత హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి, నాయకులు మురలీధర్ రెడ్డిలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాల నిధుల అవకతవకలపై ఫిర్యాదు

**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 08( జనం సాక్షి)**
సోమవారం చిన్నశంకరంపేట మండలంలోని ప్రజావాణి కార్యక్రమంలో పాఠశాల నిధుల అవకతవకలపై చందంపేట గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ నాయిని ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. చిన్నశంకరంపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందంపేటలో పాఠశాల ఆవరణలో ఉన్న ప్రమాదకరమైన చెట్లను రూ 3,500 అమ్మి వేసినారు. ఇట్టి డబ్బులు పాఠశాల ప్రధానోపాధ్యాయుని వద్ద ఉన్నాయి. గ్రామస్తులు ఆగస్టు 15న రోజున పాఠశా లలోని సమావేశంలో గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ నాయిని ప్రవీణ్ డబ్బుల లెక్క అడుగుతే ప్రధానోపాధ్యాయుడు స్పందించలేదని,



చెట్లను అమ్మిన డబ్బులు ఎవరు వాడుకున్నారో చెప్పమని అడుగుతే, సమాధానం ఇవ్వడంలేదని ఆయన పేర్కొన్నారు. తాసిల్దార్ మాలతికి గ్రామ మాజీ వార్డ్ మెంబర్ నాయిని ప్రవీణ్ కుమార్ వినతి పత్రం అందించగా మండల విద్యాధికారి పుష్ప వేణికి దీనిపై చర్య తీసుకోవాల్సిందిగా వ్రాతపూర్వకంగా రాసిచ్చారు.

# సృజనాత్మకతను పెంచుకోవాలి

**-పి. రంగనాథ్, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి**

**ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం**

**విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలు**

**విజేతలకు బహుమతుల అందజేత**




**సిద్దిపేట, సెప్టెంబరు 8 (జనం సాక్షి) :** విద్యార్థులు తమకు ఇష్టమైన రంగంలో సృజనాత్మకతను పెంపొందించుకొని అందులో రాణించేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి పి రంగనాథ్ సూచించారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని సందర్భంగా జిల్లా విద్యాశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ విద్యార్థులకు వివిధ వివిధ పోటీలు నిర్వహించారు. అక్షరాస్యత ప్రాముఖ్యతపై అవగాహన కలిగించుటకు వ్యాసరచన, నినాదాలు తయారీ, పోస్టర్ తయారీ, చిత్రలేఖనం పోటీలను, ర్యాలీ నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం సిద్ధిపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో వ్యాసరచన విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బక్రి చెప్యాల కు చెందిన పదవ తరగతి విద్యార్థి సూరం సుస్మిత విద్యార్థిని, పోస్టర్ డ్రాయింగ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమురవెల్లికి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి ఎస్.నరసింహ చారి, నినాదాలు తయారీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బక్రి చెప్యాల కు చెందిన పదవ తరగతి విద్యార్థి మెడుదుల స్నేహ, ర్యాలీ విభాగంలో సిద్ధిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానాలలో నిలిచాయి. జిల్లా విద్యా శాఖ సెక్టోరియల్ అధికారి పి.రంగనాథ్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్ విజేతలకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ జిల్లా సెక్టోరియల్ అధికారి పి. రంగనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులను వివిధ విభాగాలలో ప్రోత్సహించి ప్రథమ స్థానాలలో నిలిపిన గైడ్ టీచర్లు మామిడి పూర్ణచందర్ రావు, జి మహేంద్రాచారిలను అభినందించారు.



# జిహెచ్ఎం రామూర్తికి ఘన సన్మానం

**మానవపాడు, సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** అలంపూర్ నియోజకవర్గం... మానవపాడు మండల కేంద్రంలోని..జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించు కున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురువుల ందరిని సన్మానించుకు న్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎం శివప్రసాద్ మాట్లాడుతూ.. భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యా యులను సన్మానించుకోవడం సంతోషం అన్నారు. మంచిగా చదువుకొని విద్యార్థులు స్థిరపడడం అదే గురుదక్షిణ అని ఎంఈఓ శివప్రసాద్ అన్నారు.. ఈ సందర్భంగా మానవపాడు పాఠశాలలో విధులు నిర్వహించిన రామూర్తి గెజిటెడ్ హెడ్మాస్టర్ గా గట్టు మండలం చాగదోన జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు బదిలీపై వెళ్లి ప్రమోషన్ పొందడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరూ జిహెచ్ఎం రామూర్తిని ఘనంగా శాలువాతో పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# సిద్దిపేట జిల్లా ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకున్న రచ్చ కిష్టయ్య

**- ఎంఈఓ రచ్చ కిష్టయ్య సేవలు వెలకట్టలేనివి**

**- సామాజిక సేవకులు కత్తుల భాస్కర్ రెడ్డి**

**చేర్యాల సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :**
చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి, పెద్ద రాజుపేట జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో జిల్లా ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకున్న ఎంఈఓ రచ్చ కిష్టయ్యకు సామాజిక వేత్త కత్తుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలలో అభినందన సభను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ అభినందన సభ కార్యక్రమానికి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తాటికొండ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పోతిరెడ్డి పల్లె పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కత్తుల భాస్కర్ రెడ్డిలు హాజరై ఎంఈఓ రచ్చ కిష్టయ్యకు పూలమాల వేసి శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కిష్టయ్య మాట్లాడుతూ.. తమకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉన్నదని ఎంఈఓ బాధ్యతలు చేపట్టిన సంవత్సర కాలంలోనే ఇంత పెద్ద అవార్డు రావడం నా తోటి ఉపాధ్యాయుల సమక్షంలో సన్మాన కార్యక్రమం జరగడం సంతోషంగా ఉన్నదన్నారు. సామాజికవేత్త కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్యకు అవార్డు రావడం చాలా



సంతోషంగా ఉన్నదని సంవత్సర కాలంలో ఆయన చేసిన సేవలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో చర్చనీయాంశంగా మారిందని,ఆయన మార్చి ఏప్రిల్ నెలలోనే బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రైవేట్ పాఠశాలలకు వెళు తున్న పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వసతులను, ఉపాధ్యాయులు బోధించే పద్ధతులను వివరించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ఆయన ఎంతో కృషి చేశారని ప్రభుత్వ పాఠశాలలు చేర్యాల మండలంలో వందకు వంద శాతం ఉత్తీర్ణత రావడానికి ఆయన ప్రధాన కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.